క్లుప్తంగా

నేడు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం

గుడిబండ: మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలో బుధవారం ఉదయం 9 గంటలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మండల కన్వీనర్ డీఎల్ యంజేరేగౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రమేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గ్రామ దేవతకు జ్యోతుల ఉత్సవం



నారనాగేపల్లిలో స్వప్పలమ్మకు జ్యోతులు మోస్తున్న మహిళలు

రొద్దం: మండలంలోని నారనాగేపల్లి గ్రామంలో గ్రామ దేవత స్వప్పలమ్మకు జ్యోతుల ఉత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామదేవతకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులు మోసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రైతులు ఎడ్ల బండ్లతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

ఘనంగా మొహర్రం



పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

మడకశిర: పట్టణంలో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం వేకువ జామున పీర్లతో అగ్నిగుండ ప్రవేశం చేయించారు.మూడు ప్రాంతాల్లో కొలువుదీర్చిన పీర్లను వీధుల్లో ఊరేగించారు. భక్తులు బెల్లం, చక్కెర, శనగపప్పులను పీర్లపై వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం చదివింపులు చేయించారు.

జలధికి తరలిన పీర్లు

పెనుకొండ రూరల్: మండలంలోని మునిమడుగు, అమ్మవారిపల్లి వెంకటగిరిపాళ్యం, గుట్టూరు, చంద్రగిరి, గొల్లపల్లి గ్రామాల్లో మంగళవారం తెల్లవారుజామున పీర్లస్వాములు అగ్ని గుండ ప్రవేశం చేశారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో జలధికి తరలివెళ్లారు.

విత్తనశుద్ధి తప్పనిసరి

లేపాక్షి: రైతులు పంట సాగుకు ముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని ఏఓ శ్రీలత సూచించారు. మండలంలోని కంచిసముద్రం, మైదుగోళం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలంబడి కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

హిందూపురం: మొక్కజొన్న పంట సస్యరక్షణ పట్ల రైతులు అవగాహన పెంచుకుని దిగుబడి పెంపొందించుకోవాలని ఏఓ సురేంద్ర నాయక్ సూచించారు. మండలంలోని సంతేబిదనూరు, బెవనహళ్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రవీంద్ర, చంద్ర శేఖర్, దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన తప్పనిసరి

రొళ్ల: గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ శివానంద్ తెలిపారు. మంగళవారం స్థానిక సీఎహెచ్‌సీ ఆవరణలో ఆరోగ్య ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, ఆరోగ్య ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

అమరాపురం: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భార్గవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ప్రజలకు గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు.



హిందూపురం పట్టణంలోని పరిగి బస్టాండ్‌లో వైఎసార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సమన్వయకర్త టీఎన్ దీపిక, మధుమతిరెడ్డి తదితరులు



పెనుకొండలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర తదితరులు



మడకశిర: వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు

మరపురాని మహానేత వైఎస్సార్

- ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి
- నివాళులర్పించిన నాయకులు, ప్రజలు

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుతో వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేయడంతోపాటు అన్నదానం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిలమత్తూరు: పేదల గుండెల్లో గూడుకట్టుకున్న చిత్రం దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్ దీపిక కొనియాడారు. హిందూపురం పట్టణంలోని పరిగి బస్టాండ్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి ఆమె మహానేత జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమాన్ని ఆంధ్రప్రదేశ్‌కు పరిచయం చేసి పేదలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మహనీయుడు డా. వైఎస్ఆర్ అని కొనియాడారు. ఆయన ఆదర్శంతో పుట్టుకొచ్చిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని , అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రజా సేవ కోసం అంకితభావంతో సీఎంగా పనిచేసిన ఏకైక వ్యక్తి వైఎస్ జగన్ అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఏ శివ, ఫ్లోర్ లీడర్ ఆసిఫుల్లా, మున్సిపల్ చైర్మన్‌లు బలరామిరెడ్డి, జబీఉల్లా, కౌన్సిలర్ నాగేంద్రబాబు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు మహేష్‌గౌడ్, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు వాల్మీకి లోకేష్, రూరల్ మండల కన్వీనర్ రాము, ఎంపీపీ రత్నమ్మ, శ్రీరామిరెడ్డి, నాగరాజు, మహిళా నేతలు కవిత, నాగమణి, రోషన్ అలీ, శ్రీరాములు, మింటు, తిమ్మిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శబరీషరెడ్డి, ధనుంజయరెడ్డి, ప్రణయ్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శ్రీనివాస టాకీస్ వెనుక ఉన్న వృద్ధాశ్రమంలో సమన్వయకర్త టీఎన్ దీపిక ఆధ్వర్యంలో బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మానెంపల్లి రామాంజినేయులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా హిందూపురం మండలంలోని మిట్టమీదపల్లి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే హిందూపురం పట్టణంలో వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి రైతులను సన్మానించారు. అదేవిధంగా ఏపీ ఆగ్రోస్ మాజీ చైర్మన్ నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఆయన కార్యాలయం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. హిందూపురం పట్టణంలోని బాలికా సదనంలో లేపాక్షి వైస్ ఎంపీపీ అంజినరెడ్డి సహకారంతో లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, స్టేషనరీ, మిఠాయిలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మింటూ, శ్యాంబాబు, శ్రీనివాసరెడ్డి, శేషు, మంజురామ్, చందన్, సౌరవ్, హుస్సేన్ పాల్గొన్నారు.

- హిందూపురం మండల వ్యాప్తంగా పలు పంచాయతీల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. చలివెందుల పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి ఉపేంద్రరెడ్డి , ఎంపీపీ రఘునాథరెడ్డి. ప్రతాప్ రెడ్డి, రామకృష్ణ రెడి, నరేష్‌గౌడ, హరినాథ్, ఇమాంసాబ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే డీబీకాలనీలోని బాలికాసదనంలో వైస్ ఎంపీపీ అంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్,పేదబాలికల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ స్టడి మెటీరిల్స్ పంపిణీ చేశారు.అదేవిధంగా అశ్రమ అనాథ ఆశ్రమంలో మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్‌రెడ్డి హనుమంతరెడ్డి, ఓం శేఖర్, మారుతి ప్రసాద్, ప్రతాప్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరులో...

వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ ప్రధాన కార్యదర్శి సురేషకుమార్‌రెడ్డి, ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, నియోజకవర్గ నేత వేణురెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సంధ్య, ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, ఆదినారాయణ, మాజీ మండల కన్వీనర్ మద్దిపి లక్ష్మీనారాయణ, అమరనాథ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చిన్నప్పయ్య, గిరిధర్‌రాజు, అశ్వర్థరెడ్డి, రామచంద్ర, శంకర్‌రెడ్డి, దేవనాథ్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

లేపాక్షి: బస్టాండు ఆవరణంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఉదయం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. హిందూపురం వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణురెడ్డితో పాటు మండల కన్వీనర్ నిస్సార్, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, మాజీ ఎంపీపీ హనుక్, కోఆప్షన్ సభ్యులు బషీర్, నాయకులు మల్లన్న, మైదుగోళం రామాంజి, రమేష్‌రెడ్డి, చలపతి, జనార్దన్, బాలు, అన్సార్, రవీంద్రరెడ్డి, చంద్రారెడ్డి, మానేపల్లి రామాంజి, నరసప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు పట్టణంలోని మడకశిర రోడ్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర, పట్టణ, మండల కన్వీనర్ బోయ నరసింహులు, సుధాకర్ రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సునీల్, వైశాలి జయశంకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాశ్ రెడ్డి, క్రిష్టారెడ్డి, మాజీ మండల కన్వీనర్లు నాగళూరు బాబు, శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు శేషాద్రి, యాసిన్, తయ్యూబ్, సర్పంచ్ నాగరాజు, నాయకులు గణప్ప, బాబు, శ్రీరాములు, కిష్టా, మల్లిరెడ్డి, కొండలరాయుడు, చంద్రానాయక్, మహేంద్ర, చెన్నకేశవులు, నారాయణస్వామి, రాజశేఖర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. అలాగే పెనుకొండ మండలంలోని చంద్రగిరిలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ప్రకాశ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వీరనారాయణరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

పరిగి: పరిగి మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత ప్రభాకర్, పార్టీ అనుబంధ కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రొద్దం: స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, నాయకులు అక్కులప్ప యాదవ్, ఎన్ నారాయణరెడ్డి, నరసింహులు, సి.నారాయణరెడ్డి, సినిమా నారాయణ, నరేంద్రరెడ్డి, చిలకల రవి, వినయ్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోరంట్ల: మండలంలో డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. మండల కన్వీనర్ వెంకటేశ, జెడ్పీటీసీ సభ్యులు పాలే జయరాం నాయక్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి, ట్రెజరర్ బాలన్నగారిపల్లి రామకృష్ణారెడ్డి, టౌన్ కన్వీనర్ మేదర శంకర్ , ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజేంద్ర, వైఎస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, వైస్ సర్పంచ్ వేణు, కో ఆప్షన్ సభ్యుడు రఫీక్, నాయకులు ఆది నారాయణ రెడ్డి, నరసింహ మూర్తి, కంబాలప్ప, రమేష్, ఇమామ్ వలీ, జితేంద్ర, నాగమణి, కళ్యాణ్, ప్రతాప్, రామాంజి, శ్రీకాంత్, లక్ష్మిరెడ్డి, చంద్ర నాయక్, నాగప్ప, మంజు, బాలు, అమర్ పాల్గొన్నారు.



చలివేందులలో వైఎస్సార్ జయంతి నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



పరిగిలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



రొద్దంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అమరాపురం: వైఎస్సార్ విగ్రహనికి నివాళులర్పిస్తున్న దృశ్యం



రొద్దంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రొళ్ల: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గోరంట్లలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



అగళిలో నినాదాలు చేస్తున్న పార్టీ శ్రేణులు



హిందూపురంలో ఆటో కార్మికులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న నవీన్ నిశ్చల్ తదితరులు



హిందూపురంలో రైతులను సన్మానిస్తున్న కొండూరు వేణుగోపాల్‌రెడ్డి



చిలమత్తూరులో వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వేణురెడ్డి , పార్టీ నేతలు



సోమందేపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



లేపాక్షిలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నీలకంఠాపురంలో కేక్ కట్ చేస్తున్న రఘువీరారెడ్డి

దేశానికే ఆదర్శం వైఎస్సార్

మడకశిర: మహానేత వైఎస్సార్ దేశానికే ఆదర్శమని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. మంగళవారం పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలోని రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ.. వైఎస్సార్ తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను మరచిపోలేమన్నారు. అన్ని రాష్ట్రాల్లో కూడా ముఖ్యమంత్రులు వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆదర్శంగా తీసుకుని అమలు చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలోనే రూ.3,500 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టి మడకశిరను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి, కుంచిటి వక్కలిగ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రంగేగౌడ్, మండల కన్వీనర్ రామిరెడ్డి, పట్టణ కన్వీనర్ బోయ సతీష్‌కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ కవిత, బీసీ విభాగం జిల్లా కార్యదర్శి శ్రీరాములు, పార్టీ నియోజకవర్గ వివిధ విభాగాల సభ్యులు శేషాద్రి, మల్లికార్జునగౌడ్, సికిందర్, నరసింహ, మంజునాథ్,జయరాజ్, అన్సర్, అంజలి, మధు, మధుసూదన్, రంగనాథ్, తిమ్మప్ప, దశనాథరెడ్డి, సురంగల నాగరాజు, రఘునందన్, నాగభూషణ్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, గోపి, నగేష్, సత్యనారాయణ, నారాయణస్వామి, రవీంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, హనుమంతు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: వైబీహళ్లి, కదిరేపల్లి ప్రధాన సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. నీలకంఠాపురంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సేగౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు బాలకృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యర్శి మంజునాథ్, దొడ్డయ్య, మండల ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, రంగేగౌడ్, భాస్కర్‌రెడ్డి, రవికుమార్, అశ్వత్థరెడ్డి, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

అమరాపురం: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర వక్కలిగ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, ఎంపీపీ ఈరన్న, కన్వీనర్ త్రిలోక్‌నాథ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు క్రిష్ణమూర్తి, లలితమ్మ, ఎంపీటీసీలు నారయణ, హనుమంతరాయ, కెంచప్ప, నాగభూషణ, ధనుంజయ, నరసింహమూర్తి, మండల ఐటీ. వింగ్ ఇన్‌చార్జ్ చిత్తయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్, ప్రచార కార్యదర్శి నటరాజు, సర్పంచులు పాల్గొన్నారు.

అమరాపురం: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహనికి మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్, నారాయణ, జేకే.మూర్తి, తిప్పయ్య, చిక్కన్న, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.



గుడిబండ: కేక్ కట్ చేస్తున్న నాయికులు

గుడిబండ: మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడు, జిల్లా పరిషత్ ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

రొళ్ల: మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలతో నివాళుర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహరెడ్డి, జిల్లా కార్యదర్శి లోకేష్, తాలుకా జేసీఎస్ బూత్ ఇన్‌చార్జ్ మహేంద్రం, సింగిల్ విండో అధ్యక్షుడు సంతోష్, ఈసీ మెంబర్ ముద్దారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంజునాథ, మండల ఉపాధ్యక్షుడు నగేష్ గౌడ, ఉపసర్పంచులు, సీఎం.గట్ రవి, రవికుమార్, నాయకులు రవికుమార్, నగేష్ రంగారెడ్డి, శశికుమార్, యరగుంటప్ప తదితరులు పాల్గొన్నారు.

అగళి: డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. మహనేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, సర్పంచులు శివకుమార్, ముద్దరాజు, రామకృష్ణప్ప, కృష్ణప్ప, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ జయకుమార్, అనుబంధ కమిటీ సభ్యులు, నాయకులు, సతీష్, వెంకటస్వామి, సదానంద ఆరాధ్య, జయప్ప, నాటరాజు, శ్రీనివాస్, సుర్యనారాయణరెడ్డి, హనుమంతరాయప్ప, శివన్న, రంగనాథ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హుండీ కానుకల లెక్కింపు

మడకశిరరూరల్: మండల పరిధిలోని భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి, జిల్లెడగుంట ఆంజనేయ స్వామి ఆలయాల్లో గత ఏడాది డిసెంబర్ 20వ తేదీ నుంచి నేటి వరకు భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీలను మంగళవారం లెక్కించారు. ఆంజనేయస్వామి ఆలయాల్లో హుండీ లెక్కింపు ద్వారా రూ.8,54,390, లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో హుండీ లెక్కింపు ద్వారా రూ.12,08,420 ఆదాయం వచ్చిందని ఈఓ నరసింహరాజు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ అధికారి రాజేష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉట్ల పరుష

గోరంట్ల: మండల పరిధిలోని గుంతపల్లిలో వెలసిన ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం ఉట్ల పరుష నిర్వహించారు. ఏటా గుంతపల్లి గ్రామంలో ఏకదశి పండుగ సందర్భంగా మూడురోజులు ఉత్సవాలు నిర్వహిస్తారు.చివరి రోజు మంగళవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఉట్ల పరుష నిర్వహించారు. యువకులు ఉట్టి కొట్టేందుకు ఉత్సాహంగా పోటీ పడ్డారు.

బాలికల భద్రత సామాజిక బాధ్యత

అగళి: బాలికల భద్రత సామాజిక బాధ్యత అని ఐసీడీఎస్ సీడీపీఓ నాగ మల్లేశ్వరి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం డీసీపీఐ మహేష్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006, బాలలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం -2012 గురించి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బరావు,ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ ,ఐసిడిఎస్ సిడిపిఓ నాగ మల్లేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి, ఏఎస్ఐ శ్రీరాములు, వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాఘవేంద్రకు డాక్టరేట్



పావగడ: పట్టణంలోని వైఈఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న ఇంగ్లిష్ అధ్యాపకుడు కేబీ రాఘవేంద్ర డాక్టరేట్ అందుకున్నారు. తుమకూరు విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ బృందా వీరప్ప ఆధ్వర్యంలో 'ఎక్స్‌ప్లోరింగ్ సెక్సుయాలిటీస్ అండ్ జెండర్ ఐడెంటిటీస్ యాన్ ఎంక్వైరీ ఇన్ టు సెలెక్టడ్ ఇండియన్ వర్క్స్' అనే అంశం పై పరిశోధన చేశారు.

ఆశా కార్యకర్తల సమ్మె నోటీసు

మడకశిరరూరల్/అగళి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆశా కార్యకర్తలకు వర్తింపజేయాలని జిల్లా ఆశా కార్యకర్తల యూనియన్ ప్రధాన కార్యదర్శి సౌభాగ్య డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న ప్రధాన డిమాండ్ల సాధన కోసం బుధవారం చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం గుండుమల పీహెచ్‌సీలో డాక్టర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. అలాగే అగళిలో డాక్టర్ శివనందకు సమ్మె నోటీసు అందజేశారు.

నేడు ఊటుకూరులో 'రీకాలింగ్ చంద్రబాబు'

పరిగి: మండలంలోని ఊటుకూరులో బుధవారం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి, పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు గ్రామంలో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మడకశిర: చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఆదిరెడ్డిపాళ్యంలో ఉన్న షాదీ మహల్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో అబద్ధాలు చెప్పి ముఖ్యమంత్రి అయిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. గాంధీ, అంబేడ్కర్‌తో చంద్రబాబు పోల్చుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో క్యూఆర్ కోడ్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డితో కలిసి విడుదల చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. 7 నియోజకవర్గాల్లో వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించాలన్నారు. మడకశిర నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీసుకుని బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ.. వైఎస్ జగన్ రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇది నిజం కావాలంటే పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రి నర్సేగౌడ్,మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి,రాష్ట్ర కుంచిటి వక్కలిగ విభాగం అధ్యక్షుడు రంగేగౌడ్ వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి, రొళ్ళ జెడ్పీటీసీ అనంతరాజు,జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి,రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు కాంతరాజు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీశివకుమార్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణయాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ జయరాజు,రామచంద్రారెడ్డి,నియోజకవర్గ స్థాయి వివిధ అనబంధ కమిటీల అధ్యక్షులు శేషాద్రి, మల్లికార్జునగౌడ్,నరసింహ,శివన్న, ఎంపీపీలు ఈరన్న,సత్యనారాయణరెడ్డి,విజయరంగేగౌడ్, కవిత,మండల కన్వీనర్లు రామిరెడ్డి,త్రిలోక్‌నాథ్,డీఎల్ యంజారేగౌడ్,నరసింహారెడ్డి, శ్రీనివాస్,పట్టణ కన్వీనర్ వాల్మీకి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో క్యూఆర్ కోడ్‌ను విడుదల చేస్తున్న దృశ్యం